


అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం 5
శ్రీ సత్యసాయి
ఆదివారం 01 జూన్ 2025

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను పంపిణీ చేసిన రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

- గొటుకూరు లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ
- ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్థిక మంత్రి, జిల్లా కలెక్టర్, డిఆర్డిఏ పిడి , డి ఎల్ డి ఓ
- ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ
  చేసిన రాష్ట్ర ఆర్థిక మంత్రి
- ప్రభుత్వం మీ వెంటే ఉందన్న నమ్మకమే ఎన్టీఆర్ భరోసా పెన్షన్
- సంబరాలు జరుపుకున్న వృద్ధులు, పెన్షన్ లబ్ధిదారులు



కూడేరు, మే 31 (అనంత ప్రభ)

కూడేరు మండలం గొటుకూరు గ్రామంలో శనివారం రోజున ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని గోటుకూరు గ్రామం నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా అధికారులు, అనంత జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ (ఐఏఎస్), డి ఆర్ డి ఎ పి డి శైలజ, డిఎల్పిఓ లలితా బాయి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ఆర్థిక మంత్రి, వాణిజ్య పన్నుల శాఖ, పయ్యావుల కేశవ్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని శనివారం రోజున గొటుకూరు గ్రామం నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఇల్లు ఇల్లు తిరుగుతూ వృద్ధులకు వికలాంగులకు, పెన్షన్ లబ్ధిదారులకు ఇంటి వద్దకే పెన్షన్ పంపిణీ చేయడంతో పెన్షన్ లబ్ధిదారులలో పండుగ వాతావరణం నెలకొంది. పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక మంత్రి వెంట ప్రభుత్వ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, కురుగుంట బ్రహ్మయ్య , అరవకూరు మాజీ సర్పంచ్ కురుగుంట ప్రసాద్, అంకే ఎర్రి స్వామి, మంత్రి వెంటే పెన్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ మండల వ్యాప్తంగా 5503 వేల మందికి 2 కోట్ల 40 లక్షల రూపాయలను నేరుగా లబ్ధిదారులు ఇంటి వద్దకే పంపిణీ చేస్తున్నామని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. అదేవిధంగా ఒక్క గొటుకూరు పంచాయతీలోనే దాదాపు 378 మందికి 181500 వేల రూపాయలను పెన్షన్ లబ్ధిదారుల కు పంపిణీ చేయడంతో కూటమి ప్రభుత్వం మీ వెంటే ఉందన్న నమ్మకమే...ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమమని ఆయన అన్నారు. ప్రతినెల క్రమం తప్పకుండా పెన్షన్ కార్యక్రమాన్ని సచివాలయం అధికారులతో ఉదయం 6 గంటలకే మీ ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేస్తున్నట్లు లబ్ధిదారులకు గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే 3 వేల రూపాయలు ఉన్న పింఛన్ ను 4 వేలకు పెంచామన్నారు. పూర్తిగా అనారోగ్యానికి గురైన వారికి 15 వేల రూపాయలు పింఛన్ ఇస్తున్నట్టు తెలిపారు. జూన్ 1 వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే మే 31 తారీఖునే పెన్షన్ లబ్ధిదారుల దృష్టిలో ఉంచుకొని ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. రాష్ట్రస్థాయి నుండి గ్రామస్థాయి వరకు నేరుగా ఇంటింటికీ వెళ్లి పింఛన్లు ఇస్తున్నామని తమ ప్రభుత్వ నిరంతరం ప్రజల సంక్షేమం కోసమే చిత్తశుద్ధి పని చేస్తోందని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసే 16 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తున్నట్లు తెలిపారు. 200 అన్న క్యాంటీన్లు మళ్లీ పునః ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 7 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు తీసుకొచ్చి 6 లక్షల ఉద్యోగాలు కల్పిస్తున్నారన్నారు. 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక వాడలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి వైపు అడుగులు వేస్తోందని ఈ క్రమంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని దాంతో ప్రజల వద్దకే పాలన సాగుతోందని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ అన్నారు. ఈ సందర్భంగా కూడేరు సర్పంచ్ మీనుగా లలితమ్మ, చోళసముద్రం సర్పంచ్ వడ్డే రమాదేవి భర్త రాజప్ప ఆయా పంచాయతీలోని అభివృద్ధికి అడ్డంకిగా మారుతున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు ఆర్డీవో కేశవ నాయుడు,డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ, డిఎల్డిఓ లలితా బాయ్, మండల తాసిల్దార్ మహబూబ్ బాషా, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ ప్రసాద్, ఎంపీడీవో కుల్లాయి స్వామి, ఈ ఓ ఆర్ డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగ దివ్య, ఏపీవో పోలేరయ్య, తెదేపా మండల కన్వీనర్ మురళి,రాష్ట్ర వాల్మీకి సంఘం అధ్యక్షులు మాజీ ఎంపీపీ కురుగుంట బ్రహ్మయ్య, మాజీ సర్పంచ్ సంఘం అధ్యక్షులు అరవకూరు మాజీ సర్పంచ్ కురుగుంట ప్రసాద్, మనోజ్, మహేష్, మాజీ ఎంపీటీసీ భాస్కర్ గౌడ్, చింతల నాయుడు,అంకె ఎర్రి స్వామి, కురుగుంట మల్లయ్య, నారాయణపురం మహేందర్ రెడ్డి, బోయి నారాయణస్వామి, కూడేరు సర్పంచ్ మేనుగ లలితమ్మ, చోళసముద్రం సర్పంచ్ వడ్డే రమాదేవి భర్త రాజప్ప, ఉరవకొండ కేశన్న, తిప్పయ్య, జయపురం కె. బి. మర్రి స్వామి, తెదేపా యూత్ బోయ సంగప్ప, శివ శంకర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## సీఐ చిన్నగౌస్ కు ఘనంగా వీడ్కోలు

ఉరవకొండ, మే 31 (అనంత ప్రభ)

ఉరవకొండ రూరల్ పోలీస్ సర్కిల్ అధికారి సీఐ సయ్యద్ చిన్న గౌస్ కు శనివారం వీడ్కోలు పలికారు. శనివారం ఆయన పదవీ విరమణ చేశారు. స్థానిక సత్యం కన్వెన్షన్ హాల్లో సీఐ చిన్న గౌస్ కు వీడ్కోలు సన్మాన సభ ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి విశిష్ట ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా ఎస్పీ జగదీష్, కలెక్టర్ వినోద్ కుమార్ హాజరయ్యారు.

జిల్లా నలుమూలల నుంచి సర్కిల్ అధికారులు సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరుకాగా, ప్రజలు పెద్ద సంఖ్యలో ఇసుకేస్తే రాలనంత మంది హాజరయ్యారు.

పనిచేసిన ప్రతిచోట చిన్న గౌస్ ఆరోమారికలు లేకుండా విధులు నిర్వర్తించారని ప్రశంసలతో ముంచెత్తారు.

పోలీసులంటే ప్రజలు ద్వేషిస్తారు. అయితే ఆయన ఫ్రెండ్లీ పోలీస్ గా ఉంటూ ఎన్నో సమస్యలను చాకచక్యంగా పరిష్కరించటంలో నేర్పరి. నేర నియంత్రణ, చోరీల రికవరీలో ఆయన కొట్టిన పిండి అన్నారు.

ఒకసారి పనిచేసిన వారికి ఉరవకొండ ప్రజలు రెండవసారి అవకాశం కల్పించరు. అలాగే ఇక్కడ గెలిచినవారు ఓడించుట ఓడిన వారిని గెలిపించటం ఇక్కడి ప్రజల ఆనవాయితీ. అయితే పూర్తి భిన్న మనస్తత్వం కలిగిన ఉరవకొండ ప్రజలు రెండుసార్లు ఆయన సేవలను స్వాగతించారు. అలాగే పయ్యావుల కేశవ్ విషయంలోనూ ప్రజలు ఆదరించటం గమనార్హం. ఉరవకొండ ప్రజలు మంచిని స్వాగతిస్తారు. చెడును విమర్శిస్తారు.

పదవీ విరమణ వీడ్కోలు సభ ఓ పండుగ వాతావరణం తలపించింది.

ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. అభినందనలతో ముంచెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సర్కిల్ అధికారులు, సబ్ ఇన్స్పెక్టర్లు పోలీసు సిబ్బంది, ప్రజలు అభిమానాన్ని చాటుకున్నారు. గజమాలతో సత్కరించారు పెద్ద ఎత్తున పూలమాలలు వేసి శాలువల కప్పి ఘనంగా సత్కరించారు.

శాంతి సౌఖ్యాలతో అష్టైశ్వర్యాలతో, మంచి ఆరోగ్యం ఆ దేవుడు ప్రసాదించాలని పట్టణ ప్రజలు దీవెనలతో ముంచెత్తారు.

ఈ కార్యక్రమంలో గుంతకల్ డివిజనల్ అధికారి ఏ శ్రీనివాసులు, గుత్తి సర్కిల్ అధికారి వెంకటేశ్వర్లు, ఉరవకొండ సిఐ మహానంది, ఉరవకొండ పాల్తూరు సబ్ ఇన్స్పెక్టర్లు జనార్ధన్ నాయుడు, మురహరి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పౌర హక్కుల పై అవగాహన పెంచుకోవాలి

## ల్లా ఎస్పీ శ్రీమతి వి రత్న ఐపీఎస్

మడకశిర, టౌన్ మే 31 (అనంత ప్రభ)

ఆధునిక యుగంలో కూడా సామాజిక అంతరాలు, మూఢనమ్మకాలు అక్కడక్కడ కొనసాగుతుండడం బాధాకరమని, పౌర హక్కుల పరిరక్షణ కోసం సామాజిక చైతన్యంతో ముందడుగు వేయాలని శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ పిలుపునిచ్చారు. శనివారం మడకశిర నియోజకవర్గం లోని బుల్లసముద్రం గ్రామంలోని సూర్య విద్యానికేతన్ పాఠశాల ఆవరణంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవ సివిల్ రైట్స్ డే కార్యక్రమానికి జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ గారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

చదువు, సామాజిక చైతన్యంతోనే పరిస్థితుల్లో మార్పు వస్తుందని, ఒక గొప్ప మార్పునకు మడకశిర నుంచే అందరం కలిసి శ్రీకారం చుట్టాలని పేర్కొన్నారు.

మడకశిర ప్రాంతంలో ఇంకా అక్కడక్కడ రెండు గ్లాసుల పద్ధతి కొనసాగుతుండడం ఇటువంటి వాటికి స్వస్తి చెప్పాలన్నారు.

ప్రాథమిక హక్కుల్లో స్వేచ్ఛ, సమానత్వం ముఖ్యమైనవన్నారు.

ఈ హక్కులను కాపాడుకోవాలంటే ప్రతి ఒక్కరిలో చైతన్యం అవసరమన్నారు.



జిల్లాలో బాల్యవివాహాలను నియంత్రించడంతో పాటు మహిళలపై అఘాయిత్యాలను అరికట్టేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిరంతర కృషి చేసస్తున్నామన్నారు. సాంఘిక వివక్షకు ప్రధానంగా బలైపోతున్న బలహీనవర్గాలు, మహిళలు, చిన్నపిల్లలను రక్షించేందుకు రాజ్యాంగంలో పటిష్టమైన చట్టాలు ఉన్నాయన్నారు. అన్ని రకాల వివక్షలను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలన్నారు.

పౌరుల హక్కుల పరిరక్షణకు చట్టం పూర్తిగా సహకరిస్తుందన్నారు. సామాజిక వివక్ష, అంతరాలు తొలగించేందుకు ధైర్యంగా ప్రతి ఒక్కరూ ఫిర్యాదు చేయడానికి ముందు ఉండాలన్నారు.

## జూన్ 2 న జూనియర్ కళాశాలలు పునః ప్రారంభం



ఉరవకొండ, టౌన్ మే 31 (అనంత ప్రభ)

వేసవి సెలవులు అనంతరం 25-26 విద్య సంవత్సరానికి గాను ఇంటర్ బోర్డు అధికారులు ఆదేశాలు మేరకు సోమవారం నుండి ఇంటర్ జూనియర్ కళాశాలలు పునః ప్రారంభం కానున్నాయని ప్రిన్సిపల్ ఎన్. మమత తెలిపారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సంబంధించిన పుస్తకాలు ఏప్రిల్ నెలలో నే ప్రభుత్వం పంపగా వాటిని అప్పుడే విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. మిగితా వారికి కూడా త్వరలోనే పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం మొదటి రోజు నుండి మధ్యాహ్నం భోజనం ఉంటుంది అని దానికి సంబంధించి ఏర్పాటు చేసినట్లు అలాగే సంక్షేమ వసతి గృహాలు అన్ని కూడా సోమవారం నుంచి తప్పక ప్రారంభం అవుతాయని కావున విద్యార్థులు ఈ విషయాలు గమనించి మొదటి రోజు నుంచి కళాశాల కు రావాలని ఆమె వివరించారు. ప్రస్తుతం మొదటి మరియు ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఇంటర్ అడ్మిషన్లు జరుగుతున్నాయని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ప్రైవేటు మరియు కార్పొరేట్ కళాశాల ల మాయ లో పడకుండా అన్ని సౌకర్యాలు మరియు అంకిత భావం కలిగి న అధ్యాపకులు ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలలో చేరాలని ఆమె కోరారు

## గుమ్మేపల్లిలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం



శింగనమల, మే 31 (అనంత ప్రభ)

సింగనమల నియోజకవర్గ గౌరవ శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ మరియు పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ సూచనల మేరకు, పింఛన్ల పంపిణి సింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామపంచాయతీలో అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ చాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి దేగల కృష్ణమూర్తి సర్పంచ్ దేగల లలితమ్మ ఆధ్వర్యంలో ఒక్కరోజు ముందుగా పింఛన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది రేపు ఆదివారం సెలవు ఉండడంతో అధికారులు ఇబ్బందులు పడకూడదని ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మరియు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంచి మనసుతో ఒక్కరోజు ముందుగా వృద్ధులకు దివ్యాంగులు వితంతువులకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది నాగరాజు నవీన్ తెలుగుదేశం నాయకులు దేగల నారాయణస్వామి దేగల శ్రీనివాసులు బల్ రెడ్డి బండి ఎర్రిస్వామి దేగల మల్లికార్జున వడ్డే రామాంజనేయులు తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## సింగనమలలో పింఛన్లు పంపిణీ



శింగనమల, మే 31 (అనంత ప్రభ)
ప్రజలకు సకాలంలో సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసులు చంద్రమోహన్ అన్నారు, కదా ఒక్కరోజు ముందుగానే శింగనమల మండల కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సచివాలయ సిబ్బంది నాయకులు కలసి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెన్షన్లు అందజేశారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మమేకమవుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చూడడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

## పేదల సేవలకు ప్రతిరూపం.



ఉరవకొండ, మే 31 (అనంత ప్రభ)
పోలీస్ బాస్, పేదల సేవలకు ప్రతిరూపం. ఫ్రెండ్లీ పోలీస్ గా ఉంటూ ఉరవకొండ నియోజకవర్గం పరిధిలోని ప్రజల్లో రెండుసార్లు గుండెల్లో గుడి కట్టుకున్నారంటూ సీఐ చిన్న గౌస్ ను ప్రశంసల జల్లులతో ముంచెత్తారు. రాష్ట్ర మాల మహానాడు ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎల్లప్ప తదితరులు శనివారం సీఐ చిన్న గౌసును ఘనంగా సత్కరించారు. శాలువలు కప్పి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. పేదల పక్షాన పనిచేశారని అభినందించారు. 40 సంవత్సరాల అనుభవంలో క్రమశిక్షణ అంకితభావంతో పనిచేసి అధికారుల సిబ్బంది ప్రజల గుండెల్లో శాశ్వతముద్ర వేసుకొని పదవీ విరమణ చెందారన్నారు. పదవి ముళ్ళ కిరీటం లాంటిదన్నారు. కిరీటం లేని రారాజుగా సేవలందించి పదవీ విరమణ పొందారని తెలిపారు.

## నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ



ఉరవకొండ,మే 31 (అనంత ప్రభ)
కూడేరు మండలం గోట్కూరు గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో గౌరవ రాష్ట్ర ఆర్థిక %ఢ% ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ గారు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ గారు పాల్గొన్నారు
ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ,అనంతపురము ఆర్డీవో కేశవనాయుడు, డీఆర్డీఏ పిడి శైలజ,తహసీల్దార్ మహబూబ్ భాష, ఎంపిడిఓ, కుళ్ళాయిస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేడు శ్రీవల్లి సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

ఆత్మకూరు, మే 31 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం స్థానిక మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో భక్తుల కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా వెలసినటువంటి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం 01-06-2025 ఆదివారం జైష్ట మాస శుద్ధ షష్ఠి పురస్కరించుకుని ఉదయం 10:00 గంటలకు శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల కళ్యాణమహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి బి. బాబు తెలియజేశారు. అనంతరం ఉదయం 09:30 గంటలకు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం నిర్వహించబడును .



పాలాభిషేకం టికెట్ -100 -00 ,
కల్యాణోత్సవం టికెట్ -600-00 .
సమయానికి ముందే సేవా టికెట్లు పొందవలెనని కోరుచున్నాము. భక్తాదులు పై కార్యక్రమాలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

### :ఏపీ నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ యం.ఆదినారాయణ

శింగనమల, మే 31 (అనంత ప్రభ)
శింగనమల నియోజకవర్గం శాసనసభ్యురాలు శ్రీ బండారు శ్రావణ శ్రీ ఆదేశాల మేరకు శింగనమల మండల కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశారు..ప్రతినెలా ఒకటో తారీఖున రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించడం జరుగుతుంది ఈ ఒకటో తారీఖున ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగానే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో అధికారులు వీఆర్వో తాతయ్య, వీఆర్ఏ రామాంజినేయులు తో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర డైరెక్టర్ యం.ఆదినారాయణ మాట్లాడుతూ.శింగనమల మండల వ్యాప్తంగా 6274 మంది పింఛన్దారులు ఉన్నారని వారికి రెండు కోట్ల 28 లక్షల 66 వేల రూపాయలు అందించనున్నారులి ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు కుటమి ప్రభుత్వానికి పింఛన్ దారులు ఆనందం వ్యక్తం చేశారు



ప్రతినెల అధికారుల కంటే ముందుగా మా కుటుంబానికి పెద్ద కొడుకులా.. ఒక అన్నలా... మాకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించడం అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు

## పొగాకు రహిత సమాజాన్ని నిర్మిద్దాం

ఉరవకొండ,మే 31 (అనంత ప్రభ)
నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శనివారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. సిహెచ్ఓ లక్ష్మీదేవి, ఎం పి హెచ్ ఈ ఓ గురు ప్రసాద్, సూపర్వైజర్లు నాగ శంకర్ సుశీలమ్మ మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం మే 31న ప్రపంచ పొగ వ్యతిరేక దినోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీని ప్రధాన ఉద్దేశం పొగ తాగుడు వల్ల కలిగే ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించడం. పొగ త్రాగుటను తగ్గించడం లేదా పూర్తిగా మానిపించే విధంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువత చిన్న వయస్సు నుండి పెద్ద వయసు వాళ్ళు పొగ తాగడం అలవాటు చేసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయి అన్నారు. పొగాకు రహిత సమాజాన్ని



నిర్మించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు . పొగ తాగడం వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ లక్ష్మీదేవి, ఎంపీహెచ్ఈఓ గురు ప్రసాద్, సూపర్వైజర్ నాగ శంకర్, సుశీలమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ లలిత, స్టాఫ్ నర్స్ లలిత వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో పల్లకి సేవ

ఉరవకొండ, మే 31(అనంత ప్రభ)
జిల్లాలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన పెన్నోబలం లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో శనివారం పల్లకి సేవ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మూలవిరాటకు వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించి ఊరేగించారు. స్వామివారిని దర్శించుకోవడానికి జిల్లా వ్యాప్తంగా భక్తులు తరలివచ్చి పూజల అభిషేకలు చేయించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో



ఈవో సాకే రమేష్ బాబు, అర్చకులు ద్వారకనాథ శాస్త్రి, బాలాజీ, మారుతి ప్రసాదు, రామకృష్ణ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాకెట్లలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించిన డాక్టర్ పావని




ఉరవకొండ, మే 31 (అనంత ప్రభ)
ఉరవకొండ మండలం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ పావని ఆధ్వర్యంలో పీహెచ్సీ సిబ్బందితో కలిసి శనివారం రోజున ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ పావని మాట్లాడుతూ ప్రకాశవంతమై ఉత్పత్తులు చీకటి ఉద్దేశ్యాలు ఆకర్షణను బయట పెట్టడం అనే నినాదంతో ఈ సంవత్సరం పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహిన్నట్టు వైద్యాధికారిణి పావని తెలియజేశారు. బీడీ, సిగరెట్ ,గుట్కా ,ఖైని, లాంటి పొగాకు ఉత్పత్తుల వినియోగం వలన క్యాన్సర్ మొదలైన జబ్బుల బారిన పడే ప్రమాదం మరియు అనర్థాలు ప్రజలకు వివరించి పొగాకు వినియోగం తగ్గించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు శేఖర్, స్వర్ణలత మరియు ఏఎన్ఎంలు ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వైసిపి జోనల్ ప్రెసిడెంట్ గా యువనేత ప్రణయ్ రెడ్డి



కూడేరు, మే 31 (అనంత ప్రభ)
రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉరవకొండ నియోజకవర్గం వైసిపి యువనేత ప్రణయ్ రెడ్డిని రాష్ట్ర వైసిపి జోనల్ ప్రెసిడెంట్ గా నియమించినందుకు వైసిపి యువనేత ప్రణయ్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను పంపిణీ చేసిన తెదేపా మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు



ఆత్మకూరు, మే 31 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండల పరిధిలోని తోపుదుర్తి గ్రామం నందు శనివారం రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎంతో చేపట్టిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారులతో కలసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి,నారాయణస్వామి,శ్రీనివాసరెడ్డి, లింగమయ్య, రాజేష్, చంద్రశేఖర్,సోము తోపుదుర్తి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.







# మామిడిపండుతో టేస్టీ అండ్ సింపుల్ రెసిపీలు

సీజనల్ ఫ్రూట్ మామిడిపండు. వేసవిలో మాత్రమే దొరికే ఈ పండును కచ్చితంగా తినమని చెబుతారు పోషకాహార నిపుణులు. విటమిన్ సి, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో న్యూట్రియెంట్లు అధికంగా ఉంటాయి. ఇది తినడం వల్ల మన శరీరం ఇనుమును సులువుగా శోషించుకుంటుంది. జీర్ణ క్రియను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక వ్యవస్థకు మామిడిపండు ఎంతో అవసరం. అలాగే బరువు తగ్గించే డైట్ లో కూడా ఇది ఒక భాగం. వీటిని తింటూ బరువును సులువుగా తగ్గొచ్చు. వైద్యులు కూడా ఆరోగ్యకరమైన ఆహారాన్ని తింటూ బరువు తగ్గమని సూచిస్తారు. మామిడి పండుతో సింపుల్గా చేసుకునే రెసిపీలు ఇవిగో. వీటిని పెద్దగా వండాల్సిన అవసరం లేదు.

మామిడిపండు ఓట్స్ స్మూతీ
ఓట్స్ - రెండు స్పూన్లు
మామిడిపండు - ఒకటి
చియా సీడ్స్ - ఒక స్పూన్
నీళ్లు - ఒక గ్లాసు

తయారీ ఇలా

1. స్టవ్ మీద కళాయియి పెట్టి అందులో ఒక గ్లాసు నీరు వేయాలి.
2. ఆ నీళ్లలో ఓట్స్, చియా సీడ్స్ వేసి ఉడికించాలి అవి మెత్తగా అయ్యాక చల్లారనివ్వాలి.
3. ఈ మొత్తం మిశ్రమాన్ని బ్లెండర్లో వేసి జ్యూస్ లా చేసుకోవాలి. 4. ఆ మిశ్రమాన్ని ఒక గ్లాసులో వేసి పైన మామిడి పండు ముక్కలను వేసుకోవాలి. మామిడి పండు ఓట్స్ స్మూతీ రెడీ అయినట్టే.

కొబ్బరితో మామిడిపండు ఓట్ మిల్
లేత కొబ్బరి - 50 గ్రాములు
కొబ్బరి పాలు - అర గ్లాసు
ఓట్స్ - అర కప్పు
మామిడిపండు ముక్కలు - అరకప్పు
డ్రై ఫ్రూట్స్ తరుగు - గుప్పెడు
తేనె - ఒక స్పూను
యాలకుల పొడి - చిటికెడు

1. ఒక గిన్నెలో పైన చెప్పిన అన్ని పదార్థాలను వేసి బాగా కలిపి రాత్రంతా ఉంచాలి.
2. గిన్నెపై మూత పెట్టడం మర్చిపోవద్దుచ లేదా ఫ్రిడ్జ్ లో పెట్టినా మంచిదే.
3. ఉదయం లేచాక వాటిని అల్పాహారంగా తింటే ఆరోగ్యానికి మంచిది. రుచి కూడా అదిరిపోతుంది.

మామిడి సలాడ్
వర్జిన్ ఆలివ్ ఆయిల్ - ఒక స్పూను
పాలకూర - గుప్పెడు
మామిడిపండు - ఒకటి
తేనె - ఒక స్పూను
మిరియాల పొడి- చిటికెడు

1. పాలకూర ఆకులను బాగా కడిగి సన్నగా తురుముకోవాలి.
2. మామిడిపండును కూడా సన్నగా తరగాలి.
3. సలాడ్ చేయడానికి ఒక గిన్నెను తీసుకొని అందులో ఆలివ్ ఆయిల్ వేసి గిన్నె కింద అడుగుభాగానికి బాగా పట్టించాలి.
4. ఆ గిన్నెలో పాలకూర తరుగును, మామిడిపండు తరుగును వేయాలి.
5. వాటిని బాగా కలపాలి. తేనే, పెప్పర్ కూడా చల్లి బాగా కలుపుకోవాలి.

